TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 144 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ గురువారం.18.12.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## కొత్త డిస్కంకు సర్కార్ ఆమోదం

హైదరాబాద్ అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో మూడో విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం) ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. కొత్త డిస్కమ్‌కు సంబంధించిన మార్గదర్శకాలను విడుదల చేసింది. ఈ మేరకు ఇందన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ బుధవారం జీవో నెంబర్ 44 విడుదల చేశారు. ఇటీవల రాష్ట్ర మంత్రి వర్గం తీసుకున్న నిర్ణయం మేరకు ఇందన శాఖ చర్యలు చేపట్టింది. ప్రస్తుతం ఉన్న రెండు డిస్కంల పరిధి ఎక్కువగా ఉండటం, విద్యుత్ డిమాండ్ భారీగా పెరగడం వల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో విద్యుత్ పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు డిస్కంల ఆర్థిక కష్టాలను తీర్చేందుకు మూడో డిస్కం ఉపయోగ పడుతుందని సర్కార్ భావిస్తోంది. ఈ క్రమంలోనే మూడో డిస్కం ఏర్పాటుకు సంబందించి ప్రభుత్వం విధివిదానాలను ప్రకటించింది.

మూడో డిస్కం ఏర్పాటకు సూచించిన విధివిధానాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ (ఎస్పీడీసీఎల్) నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ (ఎన్పీడీసీఎల్) ప్రభుత్వం ఆదేశించింది. ఎల్‌టీ లైన్లు, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు, వినియోగదారులు, స్మార్టు మీటర్ హోల్డర్లు, మానవ వనరులను మూడో డిస్కంకు కేటాయించాలని పేర్కొంది. సరిహద్దుల నిర్ధారణ, టీజీ జెన్కో, ఇంటర్-స్టేట్ సోలార్, సీజీఎస్, ఐపీపీలతో ఎస్పీడీసీఎల్‌కు 70.55, ఎన్పీడీసీఎల్‌కు 29.45 శాతం ఉన్న పవర్ పర్చేస్ అగ్రిమెంట్‌కు అనుగుణంగా మూడో డిస్కంకు విద్యుత్ కేటాయింపులు శాస్త్రీయంగా చేయాలని సూచించింది. మూడో డిస్కంకు 600 ఇంజినీర్లు, 1,000 ఆర్టిజన్లు, ఓఅండ్ఎం స్టాఫ్, 340 మంది అడ్మినిస్ట్రేషన్ సిబ్బందిని కేటాయించాలని ప్రభుత్వం సూచించింది. మూడో డిస్కం అమల్లోకి వచ్చేనాటికి వాటి ఆస్తులు, అప్పుల



ఆధారంగా ప్రత్యేక బ్యాలెన్స్ షీట్‌ను సిద్ధం చేయాలని జీవోలో ప్రభుత్వం పేర్కొంది.

సబ్సీడీలన్ని మూడో డిస్కం పరిధిలోకే

వ్యవసాయానికి, పేదల గృహాలకు 200 యూనిట్లు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్‌ను అందించే పథకాలన్ని మూడో డిస్కం పరిధిలోకి తీసుకు రానున్నారు. ఇందుకు సంబంధించిన తాజాగా ప్రతిపాదించిన విధివిదానాలకు అనుగునంగా బదిలీ చేయనున్నారు. బకాయిలను ఎప్పటికప్పుడు చెల్లించకపోవడంతో రెండు డిస్కంలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కొత్త విద్యుత్ ముసాయిదా బిల్లుకనుగుణంగా రాష్ట్రంలో విద్యుత్ రంగాన్ని సంస్కరించే చర్యల్లో బాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

## పార్టీ మారినట్టు ఆధారాల్లేవ్

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి పార్టీ ఫిరాయించినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటీషన్‌పై స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ తీర్పు వెలువరించారు. సాంకేతికంగా ఐదుగురు ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ సభ్యులుగానే ఉన్నారనీ, వారు పార్టీ మారినట్టు ఎలాంటి ఆధారాలు లేవని తీర్పులో పేర్కొన్నారు. దీనిపై బీఆర్ఎస్ దాఖలు చేసిన అనర్హత పిటిషన్లను తిరస్కరించారు. ఎమ్మెల్యే లు తెల్లం వెంకట్రావ్, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, గూడెం మహిపాల్‌రెడ్డి, టి ప్రకాష్‌గౌడ్, అరికెపూడి గాంధీపై దాఖలైన అనర్హత పిటిషన్లను కొట్టివేశారు. ఐదుగురు శాసనసభ్యులు పార్టీ మారినట్టు ఆధారాలు చూపలేకపోయారనీ, అందువల్ల అనర్హత వేటుకు తగిన ఆధారాలు లేవనీ, సాంకేతికంగా ఆ ఐదుగురు ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌లోనే ఉన్నట్టుగా తీర్పులో స్పష్టం చేశారు.



గురువారం మధ్యాహ్నం మూడు గంటలకు అసెంబ్లీకి వచ్చిన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ షెడ్యూల్ ప్రకారం మూడున్నర గంటలకు ట్రిబ్యునల్ చైర్మెన్‌గా ఓపెన్ కోర్టులో 'ఈ ఐదుగురు ఎమ్మెల్యేలుగా కొనసాగుతారు' అనే సింగిల్‌లైన్ స్టేట్‌మెంటు' ఇచ్చారు. అనంతరం అసెంబ్లీ ప్రాంగణం నుంచి వెళ్లిపోయారు. ఈ తీర్పుతో ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావ్, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, గూడెం మహిపాల్‌రెడ్డి, టి ప్రకాష్‌గౌడ్, అరికెపూడి గాంధీకి భారీ ఊరట లభించింది. బీఆర్ఎస్ తరపున ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఓపెన్‌కోర్టులో వెలువరించిన తీర్పు కార్యక్రమానికి రాగా, తీర్పు ఇచ్చిన తర్వాత మీడియా పాయింట్‌కు మరో ఎమ్మల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ హాజరయ్యారు.

రాజ్యాంగబద్ధ తీర్పు-అసెంబీ కార్యదర్శి

అనర్హత పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ రాజ్యాంగబద్ధంగా తీర్పు ఇచ్చినట్టు అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వి.నరసింహాచార్యులు తెలిపారు. ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కల్వకుంట్ల సంజయ్, చింతా ప్రభాకర్‌లు ఐదుగురు ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించినట్టు స్పీకర్‌కు ఫిర్యాదు చేశారని వివరించారు. ఈ పిటీషన్‌పై రాజ్యాంగంలోని పదో షెడ్యూల్‌లో ఉన్న ఆరవ పేరాలో అధికారాల ఆధారంగా స్పీకర్ ట్రిబ్యునల్ చైర్మెన్‌గా వ్యవహరిస్తూ తీర్పు ఇచ్చారని తెలిపారు.

నేడు మరోతీర్పు

మొత్తం 10 మంది ఎమ్మెల్యేలపై పార్టీ ఫిరాయింపు చట్టం ప్రకారం అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిలో 8 మందికి సంబంధించి స్పీకర్ విచారణ పూర్తిచేశారు. దానం నాగేందర్, కడియం శ్రీహరిపై దాఖలైన పిటిషన్లను సంబంధించిన విచారణ ఇంకా పూర్తికాలేదు. ఆ ఇద్దరు మరింత సమయం కోరడంతో విచారణ ఇంకా పెండింగ్‌లోనే ఉంది. అనర్హత పిటిషన్లపై సభాపతి త్వరగా నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ బీఆర్ఎస్ సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్లపై ఈనెల 19న మరోమారు విచారణ జరగనుంది. ఎనిమిది మందికి సంబంధించి విచారణ పూర్తిచేసిన స్పీకర్, బుధవారం ఐదుగురికి సంబంధించి తీర్పు ఇచ్చారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కాలే యాదయ్య, సంజరుకుమార్‌కు సంబంధించి గురువారం తీర్పు వెలువడే అవకాశం ఉంది. సుప్రీం తీర్పు సమయానికంటే ముందే స్పీకర్ తీర్పు వచ్చే అవకాశాలు ఉన్నాయని సమాచారం.

రాజ్యాంగ విరుద్ధం : కేపీ వివేకానంద, కె సంజయ్

ట్రిబ్యునల్ చైర్మెన్‌గా ఉన్న తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఇచ్చిన తీర్పు రాజ్యాంగ విరుద్ధమని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తెలిపారు. ఈ తీర్పుపై హైకోర్టుకు వెళతామని చెప్పారు. ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పీకర్ ఇచ్చిన తీర్పుపై వారు అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మాట్లాడారు. 'మావాదనలు పట్టించుకోకుండా ఏకపక్షంగా తీర్పు ఇచ్చారు. తీర్పు కాపీని అధ్యయనం చేసి, హైకోర్టుకు వెళ్తాం' అని చెప్పారు. స్పీకర్ సింగిల్‌లైన్ స్టేట్‌మెంట్‌తో పిటిషన్లను తిరస్కరించడం సరికాదనీ, సమగ్ర విచారణ చేసి నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను సమర్థిస్తూ స్పీకర్ నిర్ణయం తీసుకున్నట్టుగా కనిపిస్తున్నదని అభిప్రాయపడ్డారు.

పార్టీ మారిన వారు బాహటంగా కాంగ్రెస్ తరపున ప్రచారం చేశారనీ, సుప్రీంకోర్టు కఠినంగా హెచ్చరించేంత వరకు స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని గుర్తు చేశారు. 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. పది నియోజకవర్గాల్లో కచ్చితంగా ఉప ఉన్నికలు వస్తాయని అభిప్రాయపడ్డారు. స్పీకర్ తీర్పుపై న్యాయపోరాటం చేస్తామని ప్రకటించారు. తీర్పు కాపీ ఇవ్వమని కోరినా స్పీకర్ నుంచి సమాధానం రాలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. లెజిస్లేటివ్ లా ప్రకారం కాపీ ఇవ్వాలనే నిబంధన ఉందనీ, అయినా ఇవ్వలేదని పిటిషన్లు దాఖలు చేసిన ఎమ్మెల్యేలు చెప్పారు. కేవలం సింగిల్ లైన్ తీర్పు కాపీ మాత్రమే ఇచ్చారని తెలిపారు. తమకు ఈ వ్యవస్థలపై నమ్మకం పోయిందన్నారు. జూబ్లీహిల్స్ ప్యాలెస్ రాజు నుంచి ఎప్పుడో జడ్జిమెంట్ వచ్చిందనీ, ఆర్డర్ కాపీ జూబ్లీహిల్స్ ప్యాలెస్ నుంచే వచ్చిందని విమర్శించారు. ట్రెజరీ బెంచ్‌కి టాయిలెట్ దగ్గరగా ఉంటుందని కాంగ్రెస్ వాళ్ల పక్కన కూర్చున్నామని తమ ఎమ్మెల్యేలు చెబుతున్నారని చెప్పారు.

## కాంగ్రెస్‌కు దిమ్మతిరిగే ఫలితాలు

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్ మండలంలో మల్కాపూర్, కోనైపల్లి, నర్సంపల్లి గ్రామాలతోపాటు అచ్చంపేట నియోజకవర్గం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత మండలం వంగూరులో పది గ్రామాల్లో బీఆర్ఎస్ మద్దతుతో గెలిచిన సర్పంచులకు మాజీమంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం వారు హరీశ్‌రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సర్పంచులకు శాలువాలతో సత్కరించారు. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత మండలం వంగూరులో కాంగ్రెస్ ప్రలోభాలను తట్టుకుని గెలిచిన సర్పంచులను ప్రత్యేకంగా అభినందించారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు దిమ్మతిరిగే ఫలితాలు వచ్చాయని అన్నారు. ప్రజల తీర్పు చూసి కాంగ్రెస్ నాయకులకు షాక్ తగిలిందని చెప్పారు. ఓటమి భయంతో పోలీసులను అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులకు పాల్పడుతున్నారని వివరించారు. కేసీఆర్ పాలనలో ఢిల్లీలో తెలంగాణ పల్లెలకు అవార్డు వస్తే ఇప్పుడు రేవంత్ హయాంలో ఒక్క అవార్డు కూడా రావడం లేదని అన్నారు. పల్లెలు అపరిశుభ్రంగా మారాయని చెప్పారు. కనీసం ట్రాక్టర్లలో డీజిల్ పోసే పరిస్థితి కూడా లేదని ఆందోళన వ్యక్తం చేశారు. పల్లె ప్రకృతి వనాలు,



డంపు యార్డులు మూలకు పడ్డాయనీ, అందుకే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తల జోలికొస్తే సహించేది లేదనీ, దాడులు మానుకోకుంటే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ దిశా వెళ్తోందనీ, మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేననీ, కేసీఆరే సీఎం అవుతారని ధీమా వ్యక్తం చేశారు.

## ఢిల్లీలో ప్రమాదకర స్థాయికి వాయు కాలుష్యం..నేటి నుంచి కొత్త నిబంధనలు



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: దేశ రాజధాని ఢిల్లీలో ప్రమాదకర స్థాయికి చేరిన వాయు కాలుష్యాన్ని నియంత్రించేందుకు ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమించింది. గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (గ్రాప్) స్టేజ్-4 ఆంక్షల్లో భాగంగా బీఎస్-6 ప్రమాణాలు లేని ఇంజిన్ వాహనాలు గురువారం నుంచి ఢిల్లీలోకి ప్రవేశించకుండా నిషేధం విధించింది. అంతేకాకుండా, పొల్యూషన్ అండర్ కంట్రోల్ (పీయూసీ) సర్టిఫికెట్ లేని వాహనాలకు పెట్రోల్ బంకుల్లో ఇంధనం నింపవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

ఈ నిర్ణయంతో ఢిల్లీ సరిహద్దు నగరాలైన గురుగ్రామ్, ఘజియాబాద్, ఫరీదాబాద్, నోయిడా నుంచి రోజూ రాకపోకలు సాగించే సుమారు 12 లక్షల వాహనాలపై ప్రత్యక్ష ప్రభావం పడనుంది. ఇందులో ఘజియాబాద్ నుంచి 5.5 లక్షలు, నోయిడా నుంచి 4 లక్షలు, గురుగావ్ నుంచి 2 లక్షల వాహనాలు ఉన్నట్లు అంచనా. ఈ నిబంధనలను పక్కాగా అమలు చేసేందుకు ప్రభుత్వం 126 చెక్‌పోస్టుల వద్ద 580 మంది పోలీసు సిబ్బందిని, 37 ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలను మోహరించింది.

పెట్రోల్ బంకుల వద్ద పీయూసీ నిబంధనను పర్యవేక్షించేందుకు రవాణా, మున్సిపల్, ఆహార శాఖల అధికారులను నియమించారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ కెమెరాల ద్వారా పీయూసీ లేని వాహనాలను సులభంగా గుర్తించనున్నారు. శీతాకాలంలో ఢిల్లీ కాలుష్యంలో వాహనాల వాటా 25 శాతం వరకు ఉంటోందని అధ్యయనాలు తేల్చడంతో ప్రభుత్వం ఈ కఠిన నిర్ణయం తీసుకుంది.

ఇప్పటికే ఢిల్లీలో ప్రాథమిక పాఠశాలలకు ప్రత్యక్ష తరగతులను నిలిపివేయగా, కార్యాలయాలు 50 శాతం సిబ్బందితో పనిచేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. కాగా, బుధవారం

సాయంత్రం ఢిల్లీ గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) 334గా 'చాలా పేలవం' కేటగిరీలో నమోదైంది. ఇదే అంశంపై ఇవాళ లోక్‌సభలో చర్చ జరగనుండగా, కేంద్ర పర్యావరణ మంత్రి భూపేందర్ యాదవ్ సమాధానం ఇవ్వనున్నారు.

## పల్లెల తీర్పు కాంగ్రెస్ పతనానికి నాంది



హైదరాబాద్ అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పల్లెల తీర్పు కాంగ్రెస్ పతనానికి నాంది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె తారక రామారావు (కేటీఆర్) తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అధికార దుర్వినియోగాన్ని ఎదిరించి గెలిచిన బీఆర్ఎస్ సైనికులకు శిరస్సు వంచి సలాం చేస్తున్నానని ప్రకటించారు. రానున్న ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పతనం కాక తప్పదని పేర్కొన్నారు. రెండేండ్లుగా ప్రజలను అన్ని అంశాల్లో మోసం చేసిన అధికార పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని తెలిపారు. ఆరు గ్యారంటీలు, 420 హామీల ఆశ చూపి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అందరినీ మోసం చేసిందని పేర్కొన్నారు.

పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పుతో కాంగ్రెస్ నేతలు బుద్ధి తెచ్చుకోవాలని సూచించారు. అధికార దుర్వినియోగాన్ని, బలప్రయోగాన్ని, హింసను ఎదుర్కొని భారీగా పంచాయతీలను బీఆర్ఎస్ గెలిచిందని తెలిపారు. తమ పార్టీకి అండగా నిలిచిన ప్రజలు, కార్యకర్తలకు కృతజ్ఞతలు ప్రకటించారు. రేవంత్‌రెడ్డిని మట్టికరిపించేందుకు తమ పార్టీ శ్రేణులు చేసిన అలుపెరుగని పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాలికి బలపం కట్టుకుని జిల్లాలు తిరిగినా మంత్రులు మోహరించినా సగం సీట్లు సాధించడానికి కాంగ్రెస్ తంటాలు పడిందని తెలిపారు. ప్రధాన ప్రతిపక్షం ఇన్ని పంచాయతీలను గెలవడం చరిత్రలో లేదని పేర్కొన్నారు. ఇది కాంగ్రెస్ మోసాలు, ప్రభుత్వ వైఫల్యాలపై పల్లె ప్రజలు జంగ్‌సైరన్ మోగించారని తెలిపారు. రాజకీయ హింసకు ప్రజలు బుద్ధి చెప్పారని పేర్కొన్నారు. తమ కార్యకర్తలపై దాడులకు తెగబడుతున్న ప్రతి ఒక్కరికీ భవిష్యత్తులో సమాధానం ఇస్తామని కేటీఆర్ హెచ్చరించారు.

మహాపడిపూజలో పాల్గొన్న కేటీఆర్

హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బుధవారం నిర్వహించిన అయ్యప్ప స్వామి మహాపడిపూజకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. తలసాని సాయికుమార్ యాదవ్, సిహెచ్ రాకేశ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీమంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్సీలు సురభి వాణిదేవి, దాసోజు శ్రవణ్, ఎమ్మెల్యే సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే 4 రోజులు మరింత చలి

హైదరాబాద్ అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో నేటి నుంచి 4 రోజుల పాటు చలి తీవ్రత మరింత పెరగనుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ నెల 18 నుంచి 21 వరకు సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు కొనసాగనున్నాయి. ఇప్పటికే పలు ప్రాంతాలు చలి గుప్పిట్లో చిక్కుకున్నాయి. బుధవారం సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలంలో 7.3 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రత నమోదైంది. మెదక్ జిల్లా దామరంచలో 10 డిగ్రీలు, సిద్దిపేట జిల్లా పోతిరెడ్డి పేటలో 9.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# తలమడుగు మండలం భరంపూర్‌లో 80 ఏళ్ల వృద్ధుడు తొలి సారి ఓటు హక్కు వినియోగం







అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి తలమడుగు మండలం భరంపూర్ జడ్పీ హై స్కూల్ పోలింగ్ కేంద్రంలో బోలపతి భూమన్న (వయసు 80) తన తొలి పంచాయతీ ఎన్నిక ఓటు హక్కును వినియోగించారు. ఈ ప్రత్యేక సందర్భానికి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. భూమన్న మాట్లాడుతూ, ఈ హక్కును వినియోగించడం ద్వారా గౌరవం, సంతోషం పొందుతున్నాను. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఓటు విలువైనదని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఈ సందర్భంపై అభినందనలు తెలిపారు. 80 ఏళ్ల వృద్ధుడు తొలి సారి పంచాయతీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించడం గొప్ప ఘనత. ఇలాంటి సందర్భాలు ప్రజాస్వామ్యానికి గౌరవం కలిగిస్తాయి అని చెప్పారు. భరంపూర్ గ్రామంలో గత 69 సంవత్సరాలుగా ఏకగ్రీవంగా పంచాయతీ సర్పంచ్‌గా సేవలందించిన నేపథ్యంలో, భూమన్న మొదటిసారిగా ఓటు హక్కు వినియోగించడం మరింత ప్రత్యేకతనిస్తుంది. గ్రామస్తులు ఈ ఘట్టాన్ని సంతోషంగా స్వీకరించారు.

# మూడో దశ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు ఆయేషా మస్రత్ ఖానం.






అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు ఆయేషా మస్రత్ ఖానం బుధవారం, జిల్లాలో మూడో విడత ఎన్నికలు జరుగుతున్న పలు పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. భైంసా, బాసర, ముధోల్, తానూరు మండలాల్లో ఆయా గ్రామాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఆయా పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్న పోలింగ్ సరళిని చూశారు. ఓట్లు వేయడానికి వచ్చిన ఓటర్లకు ఏవైనా ఇబ్బందులు ఉన్నాయేమో పరిశీలించారు. అధికారులతో మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియ మొత్తాన్ని పకడ్బందీగా పూర్తి చేయాలని అన్నారు.

# అమ్మ రక్షిత కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా కొనసాగించాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి జిల్లాలో ప్రసవ మరణాల నిర్మూలనకు అమలు పరుస్తున్న అమ్మ రక్షిత కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా కొనసాగించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులకు సూచించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లాలో అమ్మ రక్షిత కార్యక్రమం అమలుపై వైద్యారోగ్య శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రసవ మరణాలు నిర్మూలించేందుకు ఎక్కడా లేనివిధంగా అమలుపరిచిన అమ్మ రక్షిత కార్యక్రమం ప్రారంభించి ఇటీవలి సమస్యల కాలం పూర్తి చేసుకుందని గుర్తు చేశారు. అమ్మ రక్షిత కార్యక్రమం అమలు ద్వారా ప్రసవ మరణాలు జిల్లాలో గణనీయంగా తగ్గిపోయాయని పేర్కొన్నారు. అమ్మ రక్షిత కార్యక్రమం అమలు చేసి, ప్రసవ మరణాలు తగ్గింపులో కృషి చేసినందుకు గాను, ఇటీవలి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా ఇన్ చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావులు సంతోషం వ్యక్తం చేశారని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని అధికారులు మరింత ఉత్సాహంతో ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు. ప్రసవ మరణాల నిర్మూలనలో కావాల్సిన తోడ్పాటు నిరంతరం అందిస్తామని అధికారులకు కలెక్టర్ తెలిపారు. అమ్మ రక్షిత కార్యక్రమంలో గ్రామస్థాయిలో అంగన్వాడీ ఆశ కార్యకర్త మొదలుకొని, జిల్లాస్థాయి ప్రసూతి ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణ, చొరవ వల్ల జిల్లాలో ప్రసూతి మరణాలు గణనీయంగా తగ్గినట్లు వివరించారు. వీరందరిని కలెక్టర్ అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. గర్భిణుల ఆరోగ్య సలహాలు, పర్యవేక్షణ కోసం ఏర్పాటు చేసిన టెలిఫోన్ కాల్ సహాయ సదుపాయం నిరంతరం కొనసాగాలని అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మాట్లాడుతూ, జిల్లాలో ప్రసవ మరణాల తగ్గింపుకు అమ్మ రక్షిత కార్యక్రమం అమలుపరిచి, ప్రసవ మరణాలను కట్టడి చేసినందుకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం అమలులో కలెక్టర్ ప్రోత్సాహం గొప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రాజేందర్, వైద్యశాఖ అధికారులు గోపాల్ సింగ్, సౌమ్య, సరోజ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ముధోల్ ఎన్నికల కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.







అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ముధోల్ మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలో జరుగుతున్న ఎన్నికల తీరును పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని అన్నారు. ఓట్ల లెక్కింపు, ఉపసర్పంచ్ ఎన్నిక ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేపట్టాలని సూచించారు. సమయానికి ఎన్నికల ప్రక్రియను మొత్తం ముగించాలని పేర్కొన్నారు. ఈ పోలింగ్ కేంద్రం తనిఖీలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్, ప్రత్యేక అధికారి (ఏడి సర్వే / ల్యాండ్ రికార్డ్) ఆర్. సుదర్శన్, తహసిల్దార్ శ్రీలత, ఎంపీడీవో లవ కుమార్, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రశాంతంగా మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.





అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి జిల్లాలో మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం భైంసా మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో గల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలో కల్పించిన వసతులను చూశారు. పోలింగ్ బూత్ ల వారీగా తిరుగుతూ, జరుగుతున్న పోలింగ్ సరళిని పరిశీలించారు. అధికారులతో మాట్లాడుతూ, ఎన్నికల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వరుసలో నిలబడ్డ ఓటర్లతో మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయో, అన్ని వసతులు కల్పించారో లేదో వాకబు చేశారు. ఎన్నికల అధికారులు అన్ని ఫారములను నిర్దేశించిన ప్రొఫార్మాలో పూరించాలని అన్నారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ పూర్తయ్యే వరకు నమోదైన పోలింగ్ శాతం వివరాలను సమయానికి అందించాలని అన్నారు. ఓట్ల లెక్కింపు ప్రాంతాన్ని పరిశీలించి, ఓట్ల లెక్కింపు కు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేశారో లేదో చూశారు. ఓటింగ్ పూర్తి అవ్వగానే ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభించి, సమయానికి పూర్తి చేయాలని తెలిపారు. ఉప సర్పంచ్ ఎన్నికను పారదర్శకంగా చేపట్టాలని వివరించారు. ఎక్కడ కూడా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలింగ్ ప్రక్రియను మొత్తం పూర్తి చేయాలని తెలిపారు. వైద్య శిబిరం, సహాయ కేంద్రాలను పరిశీలించారు. ఆ తర్వాత కుబీర్ మండలం మాలేగాం గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలింగ్ సరళిని పరిశీలించారు. పోలింగ్ నిర్వహణలో ఏవైనా సమస్యలు ఉన్నాయేమో అని చూశారు. అధికారులకు పలు కీలుక సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా రెండు దశల్లో ఎక్కడ కూడా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంతంగా, విజయవంతంగా పోలింగ్ పూర్తయిందని అన్నారు. జిల్లావ్యాప్తంగా ప్రజలందరూ గ్రామపంచాయతీ ఎన్నికల్లో పెద్ద ఎత్తున పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడంలో పాలుపంచుకున్న అధికారులకు, సిబ్బందికి, ప్రజలకు కలెక్టర్ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఎన్నికల కేంద్రం తనిఖీలలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్, డిపిఓ శ్రీనివాస్, కుబీర్ ప్రత్యేక అధికారి (ఎస్సీ కార్పొరేషన్ ఈడీ) శంకర్, తహసిల్దార్ లు ప్రవీణ్ కుమార్, శివరాజ్, ఎంపీడీవోలు నీరజ్ కుమార్, సాగర్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చిమ్మచీకటిలో పోలింగ్ కేంద్రం

ఉప్పునుంతలఅమృత్ తెలంగాణ: ఉప్పునుంతల మండలంలోని రాయిచెడు మూడవ వార్డు పోలింగ్ కేంద్రంలో పోలింగ్ సమయంలో తీవ్ర అవ్యవస్థ నెలకొంది. పోలింగ్ ప్రారంభమైన కొద్దిసేపటికే కేంద్రంలో చిమ్మచీకటి ఏర్పడి సుమారు అరగంట పాటు అదే పరిస్థితి కొనసాగింది. చిమ్మచీకట్లో ఓటు ఎలా వేయాలని ఓటర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలు మొదలై గంట గడిచినా కూడా అధికారులు విద్యుత్ సదుపాయం ఏర్పాటు చేయకపోవడంతో పరిస్థితి మరింత దారుణంగా మారింది. చివరకు వార్డు ఏజెంట్ తన ఇంటికి వెళ్లి తన సొంత లైటును తీసుకొచ్చి పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ విషయాన్ని ఫోన్ ద్వారా ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లగా, "మాకేమీ పని ఉండదా? మీ ఫోన్‌లే ఎత్తాలా?" అంటూ వ్యంగ్యంగా స్పందించారు. ఎన్నికల సమయంలో అప్రమత్తంగా ఉండాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి కారణమవుతోంది. పోలింగ్ కేంద్రంలోకి ఏజెంట్, అభ్యర్థి తన సొంత లైటును తీసుకొస్తున్న దృశ్యాలకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇది ఎన్నికల నిర్వహణలో అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని గ్రామ ప్రజలు విమర్శిస్తున్నారు. ఈ విధమైన అవ్యవస్థ ఓటర్లలో ఆందోళన కలిగించేలా ఉందని, ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలి

**ఉపాధి హామీ పథకానికి మహాత్మ గాంధీ పేరు మార్చే ఆలోచన ఉపసంహరించుకోవాలి**

**మీడియా సమావేశంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి.**




జగిత్యాల అమృత్ తెలంగాణ డిసెంబర్ 17:జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి సీసీ అధ్యక్షుడు గాజంగి నందయ్య తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఉపాధి హామీ చట్టం సమాచార హక్కు చట్టం ఆహార భద్రత చట్టం విద్యా హక్కు చట్టం యూపీఏ ప్రభుత్వం పథకం ప్రవేశపెట్టిందనీ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి అధిక నిధులు కేటాయించి మెరుగు పరచాలనీఅన్నారు,ఉపాధి హామీ పథకం పని దినాలు పెంచటం పై హర్షం వ్యక్తం చేస్తున్నాం అన్నారు, గ్రామీణ ప్రాంతంలో ప్రతి అభివృద్ధి కార్యక్రమానికి ఉపాధి నిధులు ఆదారం అయ్యాయి వికసిత భారత్ కు వికసిత శ్రీరామ్ అని పేరు పెట్టండి అన్నారు.అవినీతిని నిలువరించేందుకు, పారదర్శకత కోసం సమాచార హక్కు చట్టం నిరుపేద వర్గాల ప్రజలు ఆకలితో అలమటించకూడదని ఆహార భద్రత చట్టం విద్య ప్రాధాన్యతను గుర్తించి విద్యా హక్కు చట్టాన్ని, గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించాలని ఉపాధి హామీ చట్టాన్ని యూపీఏ ప్రభుత్వం ప్రవేశ పెట్టింది.సోనియా గాంధీ ఆలోచన, మన్మోహన సింగ్ దార్శనికత తో జాతిపిత మహాత్మ గాంధీ పేరిట జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గా నామకరణం చేశారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు పని కల్పించేందుకు ఉపాధి హామీ చట్టం రూపొందించారు.స్వాతంత్ర్యం కోసం అహింసాయుతంగా పోరాటం చేసిన మహాత్మ గాంధీ స్మరించుకోవడం అందరి బాధ్యత..రెండు దశాబ్దాల కాలంలో ఉపాధి కల్పించడంతోపాటు, ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతంలో చేపట్టే ప్రతి అభివృద్ధి పని ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టారు,హరిత హారం గుంతలు తీయడం, వైకుంఠ ధామాలు, రైతు వేదికలు, డంపింగ్ యార్డులు, పాఠశాలల్లో, టాయిలెట్స్, అంగన్వాడీ భవనల నిర్మాణాలు, గ్రామ పంచాయతీ భవన్ నిర్మాణాలు అన్ని ఉపాధి హామీ పథకం నిధులే ఆధారం.ఉపాధి హామీ పథకం దేశ ప్రజల గుండెల్లో నిలిచిపోయింది.గతంలో 100 రోజులు పని దినాలు కల్పించారు ప్రస్తుతం 125 దినాలు గా పెంచటం పై హర్షం ప్రకటిస్తున్నాం. అన్నారు,గతంలో వ్యవసాయ రంగానికి కూడా ఉపాధి హామీ అనుసంధానం చేయాలని విజ్ఞప్తి చేశాను.ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుబంధం చేయడంతో కులీలకు పని లభించడంతో పాటు, రైతులకు మేలు జరుగుతుంది. వ్యవసాయానికి అనుసంధానం చేసి ఉపాధి హామీ పథకానికి మార్పులు చేసి, అమలు చేయాలి.దేశ స్వాతంత్ర్యం కోసం మార్గదర్శనం చేసిన మహోన్నతుడు మహాత్మ గాంధీ. ఉపాధి హామీ పథకానికి మహాత్మ గాంధీ పేరు మార్చాలనే ప్రతిపాదన సరికాదు అన్నారు సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేపల పెంపకంతో మత్స్యకారులుకు ఆర్థికంగా అభివృద్ధి..



వెల్దండ :అమృత్ తెలంగాణ: చేపల పెంపకంతో మత్స్యకారులకు ఆర్థిక అభివృద్ధి జరుగుతుందని వెల్దండ మండల కేంద్ర సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, మస్య కార సొసైటీ జిల్లా డైరెక్టర్ కాసారపు వెంకటయ్య అన్నారు. బుధవారం వెల్దండ మండల కేంద్ర పరిధిలోని కొండకత్వ చెరువులో మత్స్యశాఖ ద్వారా అందిన 50వేల చేప పిల్లలను గ్రామం మస్త్యకార సంఘం ఆధ్వర్యంలో చెరువులో వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ముదిరాజులను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా మత్సకారులకు చేప పిల్లలను పంపిణీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార సొసైటీ ఉపాధ్యక్షుడు అన్నెపు వెంకటేష్,మండల ముదిరాజ్ అధ్యక్షులు బాదేపల్లి మల్లయ్య , గ్రామ ఉపసర్పంచ్ బస్నమోని శ్రీనివాస్, వార్డు సభ్యులు వాణి పురుషోత్తం, కిష్టల్, బయ్య మల్లయ్య, మట్ట నిరంజన్, రషీద్, భరత్, శ్రీనివాస్, నిరంజన్, శివ, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# హ్యాట్రిక్ సర్పంచ్ డాక్టర్ రాజు..

రెండోసారి సర్పంచ్ గా ఎన్నుకున్న కొద్ గాం గ్రామస్తులు



నిర్మల్ జిల్లా బైంసా డిసెంబర్ 17 అమృత్ తెలంగాణ బైంసా మండలంలోని కద్ గాం సర్పంచ్ గా రెండవసారి విజయం సాధించిన డాక్టర్ రాజు, ప్రత్యర్థులపై 52 ఓట్లతో సర్పంచ్ గా విజయం సాధించి శభాష్ అనిపించుకున్నారు సర్పంచ్ గా ఉన్న సమయంలో గ్రామ అభివృద్ధికి కృషి చేయడంతో ప్రజలు మళ్లీ ఆయననే గెలిపించడం జరిగింది ప్రజల మన్నానాలు పొందుతున్న రాజును పలువు అభినందిస్తున్నారు

# నా కొడుక్కి ప్రాణ బిక్ష పెట్టండి.

జీవితాంతం మీకు రుణపడి ఉంటాం.

వెల్లుల్ల గ్రామానికి చెందిన ఓ నిరుపేద తల్లిదండ్రుల ఆవేదన.



అమృత్ తెలంగాణ మెట్ పల్లి డిసెంబర్ 17: మెట్ పల్లి మండలం వెల్లుల్ల గ్రామానికి చెందిన బంటు గంగాధర్,పద్మ ఏకైక కుమారుడు బంటు శివ ఆ బాబు వయస్సు 8.సంవత్సరాలు నాలుగు రోజుల క్రితం స్వల్ప జ్వరం వచ్చింది. మెట్ పల్లిలోని ప్రైవేట్ ఆసుపత్రిలో ఒక రోజు చికిత్స పొందిన ఫలితం లేకుండా పోయింది. జ్వరం తీవ్రంగా వచ్చి కోమాలోకివెళ్ళిపోయాడు.ఇప్పుడు నిజామాబాద్ లోని థక్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఆ బాబుకి సుమారు 6.లక్షల పై బడి ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పడంతో ఆ నిరుపేద తల్లిదండ్రులు దిక్కుతోచని స్థితిలో అల్లాడిపోతున్నారు. మన వంతు ఎంతో కొంత సహాయం చేసి ఆ తల్లిదండ్రులకు తోడుగా నిలుద్దాం.సహాయం చేసే దాతలు ఎవరైనా ఉంటే ఈ క్రింది నంబర్లకు ఫోన్ పే, గూగుల్ పే చేయండి. దండే రాకేష్ 9959901656

# ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించిన పంచాయతీ సెక్రటరీకి కలెక్టర్ షోకాజ్ నోటీసులు.



జగిత్యాల అమృత్ తెలంగాణ డిసెంబర్ 17: జగిత్యాల జిల్లా ఎండపల్లి గ్రామ పంచాయతీ సెక్రటరీ ప్రభాకర్ ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ బుధవారం షోకాజ్ నోటీసులు జారీ చేశారు. స్థానిక ఎన్నికల సిబ్బందికి నాణ్యత లేని భోజనం పెట్టడం, మహిళా సిబ్బందికి సరైన వసతులు కల్పించకపోవడం, ప్రశ్నించిన సిబ్బందితో నిర్లక్ష్యంగా మాట్లాడటం వంటి ఫిర్యాదుల నేపథ్యంలో కలెక్టర్ ఈ చర్య తీసుకున్నారు. సిబ్బంది మూకుమ్మడిగా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో, తక్షణమే స్పందించిన కలెక్టర్ తదుపరి చర్యలకు ఉన్నతాధికారులను ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి సరైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

# మొగిలిపేట గోదావరి నుండి ఇసుక అక్రమ రవాణా..పట్టించుకోని అధికారులు.



మల్లాపూర్ అమృత్ తెలంగాణ డిసెంబర్ 17: మండలంలోని మొగిలిపేట గోదావరి నుండి నిత్యం రాత్రి పగలు తేడా లేకుండా పదుల సంఖ్యల ట్రాక్టర్లతో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని, అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అతివేగంతో రోడ్డుపై నడుపుతూ ప్రయాణికులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, రాత్రులు లారీలలో కూడా ఇసుక తరలిస్తున్నారని, అధికారులు చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేస్తారా లేదా వేచి చూడాలి.

# జగిత్యాల జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో, నూతన సర్పంచ్, ఉప సర్పంచ్ ,వార్డు సభ్యులకు సన్మానం



బిజెపి అభ్యర్థులను శాలువాతో సన్మానిస్తున్న జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డెపల్లి శ్రీనివాస్

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ డిసెంబర్ 17జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామంలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు సర్పంచ్ పుప్పాల లక్ష్మి మహేష్, ఉపసర్పంచ్ రాపెల్లి మహేష్, వార్డు సభ్యులు కంఠం దేవన్న, పుప్పాల మరియమ్మ, ముద్దం నరేష్, కరిపే సునీత, నేరెళ్ల సరోజ, బైండ్ల విశాల్, బూత్ అధ్యక్షులు బైన మల్లేష్ లు విజయం సాధించారు. వీరిని బుధవారం జగిత్యాల జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాసన్ డబ్బా గ్రామంలో శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు గుంటుక హన్మాండ్లు, బోగా దత్తాద్రి, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నెరడిగొండ నూతన సర్పంచ్ ను సన్మానించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దంపతులు



అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ బుధవారం జరిగిన మూడవ విడత ఎన్నికల్లో నెరడిగొండ మేజర్ గ్రామ పంచాయతీ బీఆర్ఎస్ బలపరచిన అభ్యర్థి ఏలేటి నీలిమ రవీందర్ రెడ్డి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కలిసి ఆశీర్వదాం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దంపతులు వారిని సన్మానించి అభినందించారు

# నూతన సర్పంచ్ ను సన్మానించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : బీంపూర్ మండలంలోని ధనోర గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన మట్టా స్నేహకిరణ్ యాదవ్ గారిని, అలాగే ఉప సర్పంచ్ ఆకుల సుధీర్ గారిని గ్రామ వార్డు మెంబర్లు మేకల అనిత, కనక వందన, మంగళరపు జయ, మంద రమాకాంత, చందా దాసు తో కలిసి ఈ రోజు నేరెడిగొండలో గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సన్మానించి హృదయపూర్వకంగా అభినందించారు. ఈ సందర్భంగా ధనోర గ్రామ ప్రజల ఆశలు?ఆకాంక్షలకు అనుగుణంగా గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని నూతన ప్రజాప్రతినిధులకు సూచించారు. గ్రామ పంచాయతీ సమిష్టి నాయకత్వంతో ధనోర గ్రామం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.

## ఉపాధి హామీని నిర్వీర్యం చేసే కుట్ర కేంద్రం బిల్లులు వెంటనే ఉపసంహరించుకోవాలి :

# ఆదిలాబాద్ లో నిర్వహించిన నిరసనలో బోరంచు శ్రీకాంత్ రెడ్డి





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఉపాధి హామీ పథకం పేరును మార్చడం ద్వారా దాని ఆత్మ, స్ఫూర్తిని చంపే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపిస్తూ టీపిసిసి పిలుపుమేరకు ఆదిలాబాద్ లో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్ తో కలిసి తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి పాల్గొనడం జరిగింది. జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌక్ వద్ద కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పెద్ద ఎత్తున కేంద్రప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నరేంద్ర మోదీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి ఉరి తాడు బిగిస్తోందని మండిపడ్డారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ అడ్డి భోజరెడ్డి, మాజీ డిసిసి అధ్యక్షులు సాజిద్ ఖాన్, మాజీ టిపిసిసి ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవ్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, గుడిహత్నూర్ మండల అధ్యక్షులు మల్యాల కరుణాకర్, టౌన్ అధ్యక్షులు గుడిపెల్లి నగేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చరణ్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి, వాసిం రంజాని, అడేళ్లు, వాసిం, అసిఫ్, మోసిన్, దోసలి సంతోష్, అలీం , రొడ్డ ప్రదీప్, ఫహీమ్, గంగన్న, ఆరే గంగన్న,రవి, రహీం, రహీం ఖాన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ చట్టంలో మార్పులు అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వాలతో ఎందుకు చర్చించలేదని ప్రశ్నించారు. పార్లమెంటులో హడావుడిగా బిల్లులు ప్రవేశపెట్టడం ప్రజాస్వామ్య విరుద్ధమని అన్నారు. ఇప్పటికీ ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గిస్తూ కుంటిసాకులు చెబుతున్నారని, రాష్ట్రాలకు రావాల్సిన నిధులను విడుదల చేయకుండా కేంద్రం తన అవసరాలకు వినియోగిస్తోందని ఆరోపించారు. సెస్ల పేరుతో రాష్ట్రాలను దోచుకుంటూ, 40 శాతం భారం రాష్ట్రాలపై మోపుతోందన్నారు. గాంధీజీ పేరును పథకం నుంచి తొలగించడం దుర్మార్గమని, గాంధీని అవమానపరచడమేనని మండిపడ్డారు.

# ప్రారంభమైన మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు

**6 మండలాలలో 938 సిబ్బందితో పటిష్ట బందోబస్తు.**

**ఉదయం 7 గంటల నుండి ఎన్నికల సరలి పర్యవేక్షణ . జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రారంభమైన సందర్భంగా ఉదయం 7 గంటల నుండి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన ఐపిఎస్ పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తూ సిబ్బందికి పలు సూచనలు చేయడం జరిగింది. పోలింగ్ కేంద్రాల వద్ద ప్రజలను క్యూలైన్ పద్ధతిని పాటించేలా చూడాలని తెలిపారు. అనవసరంగా 100 మీటర్లు 200 మీటర్ల లోపు గుమ్మిగూడి ఉండకుండా పర్యవేక్షించాలన్నారు. పోలింగ్ కేంద్రాలు లోనికి సెల్ఫోన్లను, వాటర్ బాటిల్స్ ను, ఇంకు బాటిల్లను, అగ్నికి సంబంధించిన వాటిని అనుమతించకూడదని తెలిపారు. ఓటర్లు ప్రలోభం కాకుండా ఎలాంటి డబ్బు మద్యం బహుమతులు సరఫరా కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. 6 మండలాలకు సంబంధించిన 5 పోలీస్ స్టేషన్ల కు ప్రత్యేకంగా 5 డిఎస్పి మరియు అదనపు ఎస్పీ స్థాయి అధికారులను కేటాయించి పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ఉదయం నుండి జిల్లాలోని జరుగుతున్న రెండవ విడత పంచాయతీ ఎన్నికలలో 6 మండలాలలోని సుంకిడి, తలమడుగు, రుయ్యాడి, దేవాపూర్ గ్రామాల పంచాయతీ ఎన్నికల తీరును జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా పరిశీలించారు.

# ప్రశాంతంగా కొనసాగుతున్న మూడవ దశ పంచాయతీ పోలింగ్

భైంసా సబ్ డివిజన్ లోని ముధోల్, బాసర, తానూర్, జౌల(బి), తరోడా, బెల్ తరోడ, దహేగాం, మాహగం, కామోల్ పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన పటిష్ట బందోబస్తును పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్

**సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టిన జిల్లా పోలీసు యంత్రాంగం**

**ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసే వరకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక పోలీస్ నిఘా - జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల**





అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి. మూడవ విడత పంచాయతీ ఎన్నికలు కూడా సజావుగా,శాంతియుత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా నిర్వహించాలనే లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా పోలీస్ యంత్రాంగం పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ఈ నేపథ్యంలో భాగంగా పలు పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన పటిష్ట బందోబస్తును పర్యవేక్షించారు. భైంసా సబ్ డివిజన్ లోని ముధోల్, బాసర, తానూర్, జౌల(బి),బెల్ తరోడ, దహేగాం, మాహగం, కామోల్ పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన కట్టు దిట్టమైన భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పటిష్ట పోలీస్ బందోబస్తు, ప్రవేశ?నిష్క్రమణ మార్గాలు, బ్యారికేడింగ్, సీసీటీవీ పర్యవేక్షణ, క్యూలైన్ల నిర్వహణ తదితర అంశాలను జిల్లా ఎస్పీ సమగ్రంగా పరిశీలించారు. పోలింగ్ సిబ్బంది, భద్రతా సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని, ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అనుకూల వాతావరణం కల్పించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. అలాగే పోలింగ్ సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నాలు చేసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. జిల్లా పోలీస్ శాఖ ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా వ్యవహరిస్తూ, పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసే వరకు నిరంతర నిఘా కొనసాగిస్తుందని తెలిపారు. ఈ పర్యవేక్షణలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు భైంసా ఏ ఎస్పీ రాజేష్ మీనా పోలీసు అధికారులు,సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# మూడో విడత పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ

అచ్చంపేట :అమృత్ తెలంగాణ నాగర్ కర్నూలు జిల్లాలో మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతున్నాయి. జిల్లాలో07 మండలాలు అచ్చంపేట, బల్మూరు, ఉప్పునుంతల, లింగాల, చారకొండ, అమ్రాబాద్, పదర లోనీ 158 గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానాలకు 1064 వార్డు మెంబర్స్ లకు ఎన్నికలు జరుగుతున్నాయి. బుధవారం బల్మూర్, లింగాల మండలంలో ఉన్న పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ డాక్టర్.సంగ్రామ్ సింగ్ జి పాటిల్ సందర్శించారు. ఎన్నికల జరుగుతున్న విధానాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్వేచ్ఛ వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునే విధంగా పోలీస్ సిబ్బంది చూసుకోవాలన్నారు.

# 19న కట్టంగూర్ ఉప సర్పంచ్ ఎన్నిక




కట్టంగూర్ : అమృత్ తెలంగాణ: ఈనెల 19న కట్టంగూర్ ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించనున్నట్లు బుధవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈనెల 11న మొదటి దశలో కట్టంగూరు గ్రామపంచాయతీ ఎన్నికలు జరగగా 14 వార్డులో గాను ఇరుపక్షాలు చెరో ఏడు వార్డులు గెలుపొందాయి. అదేరోజు రాత్రి ఉపసర్పంచ్ ఎన్నిక జరగాల్సి ఉండగా కోరం లేకపోవడంతో వాయిదా పడింది. మళ్లీ 12న గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉప సర్పంచ్ ఎన్నికకు సమావేశం ఏర్పాటు చేసినా వార్డు సభ్యులు ఎవరు హాజరు కాకపోవడంతో మళ్లీ సమావేశం వాయిదా పడింది. దీంతో ఎన్నికల సంఘం ఈనెల 19న ఉప సర్పంచ్ ఎన్నిక గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు అధికారిక ఉత్తర్వులలో పేర్కొంది. కాంగ్రెస్ పార్టీ తరఫున ఏడుగురు వార్డు సభ్యులు, కాంగ్రెస్ రెబల్, మిత్రపక్షాల తరఫున ఏడుగురు వార్డు సభ్యులు గెలుపొందడంతో సర్పంచ్ ఓటు కీలకంగా మారింది. దీంతో సర్పంచ్ ఎవరికి మద్దతు తెలిపితే వారే ఉపసర్పంచ్ అయ్యే అవకాశం ఉంది. దీంతో గత కొద్ది రోజులుగా ఉపసర్పంచ్ ఎవరు అవుతారనే అంశంపై ఉత్కంఠ వీడనుంది. ఇరుపక్షాలలో ఉపసర్పంచ్ అభ్యర్థి పై చర్చలు ఉత్కంఠ గా కొనసాగుతున్నాయి. సర్పంచ్ ప్యానల్ లోని 7గురు సభ్యులలో ఉప సర్పంచ్ గా ఎవరిని ఎన్ను కావాలో తర్జనభజనలు జరుగుతున్నాయి.

## రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత : డిఈ శ్రీనివాసచారి

మిర్యాలగూడ :అమృత్ తెలంగాణ: సబ్ స్టేషన్ లో మెయింటినెన్స్ సందర్భంగా రేపు మిర్యాలగూడ పట్టణంతోపాటు కొన్ని మండలాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు మిర్యాలగూడ ఎలక్ట్రికల్ డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాస చారి తెలిపారు. బుధవారం అయిన విలేకరులతో మాట్లాడుతూ గురువారం రోజు మిర్యాలగూడ 220 కె.వి సబ్స్టేషన్లో స్టేషన్ ల్ మెయింటెనెన్స్ సందర్భంగా ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. మిర్యాలగూడ టౌన్ వన్, టౌన్ టు, మిర్యాలగూడ రూరల్, త్రిపురారం, వేములపల్లి, ఈ మండలాలకు సంబంధించిన 33 కె.వి / 11 కెవి సబ్స్టేషన్లకు కరెంటు ఉండదన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఏడిఈ రవికుమార్, ఏఈలు టౌన్ టు, రవీందర్ రెడ్డి, సబ్ ఇంజనీర్, అమర్ సింగ్, బాలు, నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరులో విప్ బీర్ల ఐలయ్య విజయకేతనం



ఆలేరు:అమృత్ తెలంగాణ: ఆలేరు నియోజకవర్గం సర్పంచ్ ఎన్నికల్లో లో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం స్పష్టంగా కనిపించింది. ఒకటి రెండు మూడు విడతల ఫలితాలను విడతల పరిశీలన నవ తెలంగాణ విశ్లేషన్లో తేలింది. ఉమ్మడి జిల్లాలోని ఆలేరు నియోజకవర్గం లో అత్యధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్లు గెలుపొందడం ద్వారా బీర్ల ఐలయ్య వ్యక్తిగత ప్రాబల్యం ద్వారా అత్యధిక స్థానాలు సాధించినట్లు తెలుస్తుంది. ఆలేరులో. 193 గ్రామపంచాయతీ సర్పంచి ఎన్నికల్లో 80% స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలవడం గొప్ప విషయం ప్రజల్లో నిరంతరం ఉంటే సాధ్యమవుతుంది .ప్రభుత్వ పథకాలతో పాటు వ్యక్తిగతంగా సిమెంటు ఆర్థిక సహకారం ఇందిరమ్మఇండ్ల విషయంలో ఆర్థిక సహకారం సిమెంటు రాష్ట్రంలోని ఆలేరు నెంబర్ వన్ ఉండాలని పట్టుదల కూడా పనిచేసింది.

రాష్ట్రంలో అనేక మంత్రులు ఉన్న స్థానంలో కూడా ఈ ఫలితాలు రాలేదు. ఎమ్మెల్యే మార్నింగ్ ద్వారా నిరంతరం ప్రజల్లో ఉండడం వల్లే ఈ ఫలితాలు సాధ్యమైందని నవతెలంగాణ పరిశీలనలో తేలింది. ఈ ఎన్నికలో బీర్లే ఐలయ్యపట్ల గాని ప్రభుత్వం పట్ల నియోజకవర్గంలో అసంతృప్తి వ్యక్తం కాలేదు దానికి కారణం ఆలేరు ఎమ్మెల్యే ప్రజల్లో నిరంతరం ఉండడమే మా పరిశీలనలో తెలిసింది. కే టీ ఆర్ భువనగిరి కి వచ్చి బి ఆర్ ఎస్ గెలిచిందని జబ్బల చర్చుకోవాల్సినంత సీన్ లేదని తేలింది భువనగిరి జిల్లాలో బి ఆర్ ఎస్ అట్టర్ ఫ్లాప్ అయింది. దింపుడు ఆశతో బి ఆర్ ఎస్ తప్పుడు ప్రకటనలు చేస్తుంది కే టీ ఆర్ ప్రజలను మభ్యపెట్టడానికి వస్తున్నాడు. ఉద్యమ నేత కే సి ఆర్ ఎక్కడ ప్రజలందరూ రాష్ట్రవ్యాప్తంగా ఇదే ఆలోచిస్తారు ఏమయిండు ఎక్కడ పోయిండు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కెసిఆర్ ని చంపేసి సానుభూతితో గెలవాలని కూడా కేటీఆర్ చూసిన ఆశ్చర్యం లేదని ప్రజలు ప్రజలు భావిస్తున్నారు. వాస్తవాలు పరిశీలించండి. ఉమ్మడి జిల్లాలో లెక్కలు చూసి ప్రజలు చర్చించుకోవాలి. భువనగిరి కేటీఆర్ సందర్శన ఒక నటన ప్రజలు నమ్మాల్సిన అవసరం లేదు ప్రభుత్వ విప్ ఐలయ్యతో కాంగ్రెస్ పార్టీ పటిష్టంగా ఉందని ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఆలేరు నియోజవర్గ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ సర్పంచులు గెలిపించినందుకు కృతజ్ఞతలు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కృతజ్ఞతలు తెలిపారు




కజ్జర్ల గ్రామ నూతన సర్పంచ్ గా ఎన్నికైన నారాయణరెడ్డి

# వ్యాట్ డేనియల్ లవర్ ఇంతందంగానా?



2021లో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ బ్లాక్ బస్టర్ హిట్ 'భీమ్లా నాయక్'తో టాలీవుడ్ లో అడుగుపెట్టింది సంయుక్త మీనన్. ఇందులో ఆమె రానా దగ్గుబాటి సరసన కథానాయికగా నటించింది. అందానికి అందం నటప్రతిభ ఉన్న నాయికగా పేరు తెచ్చుకుంది. డేనియల్ (రానా) వైఫ్ పాత్రలో డైనమిక్ నటనకు ప్రశంసలు అందుకుంది. 2022లో పృథ్వీరాజ్ 'కడువ'తో బ్లాక్ బస్టర్ ని అందుకుంది. ఇప్పుడు ధనుష్ ద్విభాషా చిత్రం వాతి .. కళ్యాణ్ రామ్ పాన్ ఇండియా మూవీ 'బింబిసార'.. కన్నడలో గాలిపాట 2 చిత్రాల్లో నటిస్తోంది. కెరీర్ పరంగా క్షణం తీరిక లేనంత బిజీ అయిపోయింది సంయుక్త. 2016లో పాప్ కార్న్ చిత్రంతో సినీ రంగ ప్రవేశం చేసిన సంయుక్త సూపర్ హిట్ చిత్రం 'తీవండి'లో తన నటనతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. 2021లో వెల్లం-ఆనుమ్ పెన్నుమ్ చిత్రాలతో నెమ్మదిగా నిలదొక్కుకుంది. సంయుక్త కేరళ ఫిల్మ్ క్రిటిక్స్ ఉత్తమ నటి అవార్డును అందుకుంది. భీమ్లా నాయక్ - కడువ లాంటి బ్లాక్ బస్టర్ చిత్రాలు తనని గోల్డెన్ లెగ్ గా మార్చాయనడంలో సందేహం లేదు. సంయుక్తకు వరుస అవకాశాలు వస్తున్నాయి. ఇక ఇదే అదనుగా ఈ బ్యూటీ కూడా సోషల్ మీడియాల్లో వరుస ఫోటోషూట్లతో అదరగొడుతోంది.

# కేతిక రాంగ్ టైమ్ లో అడుగుపెట్టిందా?



కేతిక ఇండస్ట్రీలోకి వచ్చి ఇప్పటికే నాలుగేళ్లవుతుంది. కానీ ఇప్పటివరకు అమ్మడికి సాలిడ్ హిట్ పడింది లేదు. పూరీ జగన్నాధ్ కొడుకు పూరీ ఆకాష్ హీరోగా నటించిన రొమాంటిక్ సినిమాతో హీరోయిన్ గా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన కేతిక శర్మ ఆ సినిమా డిజాస్టర్ గా నిలవడంతో పెద్దగా హైప్ తెచ్చుకోలేకపోయింది. కేతిక ఇండస్ట్రీలోకి వచ్చి ఇప్పటికే నాలుగేళ్లవుతుంది. కానీ ఇప్పటివరకు అమ్మడికి సాలిడ్ హిట్ పడింది లేదు. ఇవన్నీ చూస్తుంటే కేతిక ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన టైమ్ కరెక్ట్ కాదనిపిస్తోంది. నాలుగేళ్లుగా సినిమాలు చేస్తున్నప్పటికీ ఒక్కటి కూడా సక్సెస్ ఇవ్వకపోవడమేంటని అందరూ ఆశ్చర్యపోతున్నారు. ఆఖరికి కేతిక రీసెంట్ గా రాబిన్‌హుడ్ సినిమాలో చేసిన ఐటెమ్ సాంగ్ కూడా ఆమెకు కోరుకున్న సక్సెస్ ను ఇచ్చి, తన కెరీర్ కు బ్రేక్ ఇవ్వలేకపోయింది. రొమాంటిక్ సినిమా తర్వాత కేతిక, నాగశౌర్యతో కలిసి చేసిన లక్ష్య, వైష్ణవ్ తేజ్ తో కలిసి చేసిన రంగ రంగ వైభవంగా కూడా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్లుగా నిలిచాయి. దీంతో తన ఆశలన్నీ ఆమె కెరీర్లోనే నటించిన బిగ్గెస్ట్ ప్రాజెక్ట్ అయిన బ్రో సినిమాపై పెట్టుకుంటే ఆ సినిమా కూడా తన ఆశలపై నీళ్లు చల్లుతూ బాక్సాఫీస్ వద్ద ఫెయిలైంది. బ్రో సినిమా తర్వాత టాలీవుడ్ దర్శకనిర్మాతలు కేతికను పట్టించుకోవడం మానేశారు. హీరోయిన్ గా పాత్రలు తగ్గిపోవడంతో కేతిక రాబిన్‌హుడ్ లో ఐటెమ్ సాంగ్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి ఆ సాంగ్ చేసింది. ఆ సాంగ్ లోని కేతిక బోల్డ్ మూవ్స్ సోషల్ మీడియాలో కాంట్రవర్సీ అయినప్పటికీ, ఆ సెన్సేషనల్ సాంగ్ కూడా అమ్మడి కెరీర్ కు ఏ మాత్రం ఉపయోగపడలేకపోయింది.

# ఇస్మార్ట్ బ్యూటీ సినిమా కష్టాలు..!



నన్ను దోచుకుందువటే సినిమా తో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ నభా నటేష్. హీరోయిన్ గా మొదటి సినిమాతోనే మంచి మార్కులు దక్కించుకుంది. సుధీర్ బాబు కు జోడీగా ఆ సినిమా లో నటించిన నభా నటిగా విమర్శకుల ప్రశంసలు దక్కించుకోవడం తో పాటు పెద్దల యొక్క చూపు పడేలా చేసింది. ఆ సినిమా తర్వాత బ్యాక్ టు బ్యాక్ ఆఫర్లు వచ్చాయి. అనూహ్యంగా నభా నటేష్ యొక్క ప్రతిభ గుర్తించిన డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాధ్ ఏకంగా ఇస్మార్ట్ శంకర్ సినిమాలో ఛాన్స్ ఇచ్చాడు. ఆ సినిమా సూపర్ హిట్ అవ్వడం మాత్రమే కాకుండా ఇస్మార్ట్ పోరీగా నభా నటించిన తీరు అందరిని ఆకట్టుకుంది. హీరోయిన్ గా ఆ సినిమా తో కమర్షియల్ హీరోయిన్ గా ఈ అమ్మడు నిలదొక్కుకోవడం ఖాయం అనుకుంటూ ఉండగా అనూహ్యంగా ఈ అమ్మడి కెరీర్ కు కరోనా కష్టం వచ్చి పడింది. వరుసగా సినిమాల్లో ఆఫర్లు వస్తాయని భావిస్తున్న సమయంలో అనూహ్యంగా కరోనా వల్ల మొత్తం సీన్ రివర్స్ అయ్యింది. కాస్త గ్యాప్ రావడంతో ఈ అమ్మడిని జనాలు మాత్రమే కాకుండా సినీ వర్గాల వారు కూడా పక్కన పెట్టేసినట్లుగా ఉన్నారు. అందుకే ఈమధ్య కాలంలో ఈ అమ్మడు కనీసం ఒక్కటి రెండు చిన్నా చితకా ఆఫర్లను కూడా దక్కించుకోలేక పోతుంది అల్లుడు అదుర్స్ మరియు మాస్ట్రో సినిమాల్లో నటించిన ఈ అమ్మడు కమర్షియల్ గా మళ్లీ బ్రేక్ ను దక్కించుకోలేక పోయింది

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# ఈ లుక్ కోసం 10ఏళ్లు శ్రమించిన సింగర్



ఇటీవలి కాలంలో గాయనీగాయకులు కూడా ఫిట్ నెస్ ఫ్రీక్ లు గా మారుతున్నారు. అందాల కథానాయికలకు ధీటుగా తమదైన గ్లామర్ తో ఓలలాడిస్తున్నారు. హీరోయిన్లతో పోలిస్తే టూ హాట్ గా కనిపించే గాయనీమణులకు కొదవేమీ లేదు. ఇక పాప్ గాయనిగా పాపులరైన నేహాభాసిన్ పరిచయం అవసరం లేదు. జగ్ ఘూమేయా (సుల్తాన్) .. ధుంకీ (మేరే బ్రదర్ కి దుల్హన్).. పర్వా వంటి చార్ట్ బస్టర్ సాంగ్స్ పాడిన గాయనిగా తనకంటూ ఒక బ్రాండ్ ఇమేజ్ ఉంది. బ్యాండ్ మేనేజ్ మెంట్ సమయంలో తన ఫ్యాటీ స్టమక్ ని చూస్తూ చాలా సిగ్గుపడేదానిని అని నేహా ఇప్పుడు మరోసారి గుర్తుచేసుకుంది. అందాన్ని కాపాడుకునేందుకు గాయణీమనులు కూడా చాలా చేయాలి. నిరంతరం జిమ్ యోగా అంటూ పెద్ద షెడ్యూల్ ని క్రమం తప్పకుండా పాటించాలి. అప్పుడు మాత్రమే టోన్డ్ ఫిజిక్ ని మెయింటెయిన్ చేయగలరు. చాలా ఏళ్లుగా శ్రమించి నేహాభాసిన్ తన రూపాన్ని ఇప్పటికి మార్చుకోగలిగింది. మునుపటిలా బాన పొట్టతో కనిపించడం లేదు. పూర్తిగా టోన్డ్ ఫ్లాట్ స్టమక్ తో కనిపిస్తోంది. ఫిట్ బాడీతో గుబులు పుట్టిస్తోంది. ఇక తాజా ఇంటర్వ్యూలో నేహా కొన్ని సంచలన విషయాలను వెల్లడించింది. సరైన ఆకృతిలో నా పొట్ట లేనందున నేను అంతర్జాతీయ పాప్ స్టార్ ని కాలేనని అనుకునేదానిని అంటూ తన నిరాశ గురించి వెల్లడించింది. ఒకప్పుడు నేహా భాసిన్ పొట్టను చూసి వెక్కిరించేవారట. ఆమె కెరీర్ ప్రారంభ దశలో వెక్కిరింతలు.. అనుచిత వ్యాఖ్యల కారణంగా తాను చాలా మారానని తెలిపింది. బొద్దుతనం వల్ల అనారోగ్యం కూడా వెంటాడేదని వెల్లడించింది. ఇప్పుడు అద్భుతమైన రూపంతో ఆరోగ్యంగా ఉన్నందుకు సంతోషంగా ఉంది. అంతేకాదు తన శరీరాన్ని ఇలా మార్చుకోవడానికి లేదా మలుచుకోవడానికి ఏకంగా ఆమెకు ఒక దశాబ్దం పట్టిందట. నేను 2002లో %ఎ×వాూ%తో నా కెరీర్ ని ప్రారంభించినప్పుడు ముఖ్యంగా మేనేజ్ మెంట్ లో చాలా బాడీ షేమింగ్ ఎదుర్కొన్నాను. ఆ తరువాత నేను 10 సంవత్సరాలు నా బరువు సమస్యల వల్ల చాలా అనారోగ్యం ఎదుర్కొన్నాను. నా శరీరాన్ని రూపాన్ని అంగీకరించేందుకు నిరంతరం పోరాడాను. నా మనసులో ఇవన్నీ పాతుకుపోయాయి" అని నేహా భాసిన్ చెప్పారు.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com